**ఇంటి వద్దనే కొవిడ్-19 వ్యాక్సినేషన్ & బూస్టర్‌లు అడ్వాన్స్ యాక్సెస్ & హెల్త్ ఈక్విటీకి సాయపడతాయి**

వాషింగ్టన్ రాష్ట్ర నివాసితుల్లో సుమారు 30 శాతం మంది కొవిడ్-19 కొరకు పూర్తిగా వ్యాక్సిన్ తీసుకున్నట్లుగా పరిగణించలేదు. వ్యాక్సినేషన్ వైరస్ నుంచి సంరక్షిస్తుందని డేటా చూపుతోంది. మీకు వైరస్ సోకితే తీవ్రమైన వ్యాధి, మరణం సంభవించే అవకాశాలను వ్యాక్సినేషన్ తగ్గిస్తుంది, అలానే వైరస్‌కు సంబంధించిన ఆసుపత్రిలో చేరడాన్ని తగ్గించడానికి సాయపడుతుంది. కొవిడ్-19 కొత్త స్ట్రెయిన్‌ల విరుద్ధంగా మీ రోగనిరోధక ప్రతిస్పందన కాపాడుకోవడానికి సాయపడేందుకు ప్రాథమిక వ్యాక్సిన్ సిరీస్‌లు, బూస్టర్‌లు పొందడం ముఖ్యం. దిగువ ఛార్ట్‌లో బూస్టర్‌ల కొరకు ప్రస్తుత సిఫారసు చూపించబడింది:

| ప్రైమరీ సిరీస్ కొరకు వ్యాక్సిన్ పూర్తయింది | వ్యాక్సిన్ బూస్టర్‌ల కొరకు అధీకృత వయస్సు | చివరి ప్రైమరీ మోతాదు మధ్య విరామం (వర్తించేటప్పుడు, అదనపు మోతాదుతో సహా) మరియు బూస్టర్ మోతాదు | డోస్‌ల సంఖ్య |
|---|---|---|---|
| Pfizer-BioNTech | ≥ 12 సంవత్సరాలు | ≥ 5 నెలలు | 1 |
| Moderna | ≥ 18 సంవత్సరాలు | ≥ 5 నెలలు | 1 |
| Janssen | ≥ 18 సంవత్సరాలు | ≥ 2 నెలలు | 1 |

మిమ్మల్ని, అదేవిధంగా వ్యాక్సిన్ పొందలేని వారిని సంరక్షించడానికి సాయపడండి. చాలామంది గృహాధారిత వ్యక్తులు, వారి రోజువారీ అవసరాలకు, రోజు వారిగా వారి ఇంటికి వచ్చే ఇతరులపై ఆధారపడతారు. వ్యాక్సిన్ తీసుకోని లేదా తెలియకుండానే కమ్యూనిటీ వ్యాప్తిని అనుభవించే ఇతరుల ద్వారా వారు వైరస్‌కు బహిర్గతం అయ్యే ప్రమాదం ఉంది.

మీరు లేదా మీకు తెలిసిన ఎవరైనా ఇంటి వద్దనే ఉండి**,** కొవిడ్- వ్యాక్సిన్ లేదా బూస్టర్ అవసరమైతే**,** దిగువ పేర్కొన్న ఏదైనా ఒక ఆప్షన్ ద్వారా దానిని అభ్యర్థించండి**.**

• ఇంటి వద్ద వ్యాక్సినేషన్ సర్వీస్‌లను పొందడానికి మీ స్థానిక ఆరోగ్య సంస్థకు కాల్ చేయండి.

• మీకు ఇంటి వద్ద వ్యాక్సినేషన్ సర్వీస్‌ల అవసరం ఉందని తెలియజేయడానికి స్టేట్ కొవిడ్-19 అసిస్టెన్స్ హాట్‌లైన్‌కు కాల్ చేయండి. 1-800-525-0127 లేదా 1-888-856-5816కు కాల్ చేసి, తరువాత # ప్రెస్ చేయండి. భాషా ఇంటర్‌ప్రిటేషన్ లభ్యమవుతోంది**!**

• అందుబాటులో ఉన్న కౌంటీ మరియు/లేదా గృహాధారిత వ్యాక్సినేషన్ సేవలను అందించగల లేదా ఏర్పాటు చేయగల రాష్ట్ర మొబైల్ వ్యాక్సిన్ బృందాలతో మిమ్మల్ని అనుసంధానించడానికి దిగువ లింక్ చేసిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫారాన్ని పూర్తి చేయండి.

Department of Health(DOH, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్) గృహాధారిత వ్యాక్సిన్ అభ్యర్థన సర్వే లింక్: https://redcap.link/WA_HomeBasedVax (ఇంగ్లీష్)

ఈ సర్వీస్ గురించి మీకు ఏవైనా ప్రశ్నలు ఉన్నట్లయితే, దయచేసి ఇమెయిల్ పంపండి: covid.vaccine@doh.wa.gov.

ప్రోగ్రామ్ చరిత్ర

Department of Health(DOH, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్) 2021, మార్చిలో ఇంటి వద్ద వ్యాక్సినేషన్‌ని అందించడం ప్రారంభించింది. DOH ఇంటి వద్ద వ్యాక్సిన్ అభ్యర్థన సర్వే (ఇంగ్లీష్) వాషింగ్టన్ రాష్ట్రంలోని మొత్తం 39 కౌంటీలను కవర్ చేస్తుంది. అవసరమైన వారికి ప్రాథమిక టీకాలు మరియు బూస్టర్ మోతాదులను అందించడానికి ఏరియా వ్యాక్సినేటర్‌లు అవుట్ రీచ్ మరియు సేవలను అందిస్తూనే ఉన్నారు. గృహాధారిత వ్యాక్సినేషన్ సర్వీస్‌లను

కొవిడ్-19 అసిస్టెన్స్ హాట్‌లైన్‌కు కాల్ చేయడం ద్వారా అదనపు భాషల్లో అభ్యర్ధించవచ్చు (1-800-525-0127 లేదా 1-888-856-5816కు డయల్ చేయండి), తరువాత భాషా సాయం కొరకు # ప్రెస్ చేయండి.

**వ్యాక్సిన్ ఈక్విటీని మెరుగుపరచడం**

వ్యాక్సిన్‌లు మరోవిధంగా లభ్యం కాని ప్రాంతాల్లో కోవిడ్-19 వ్యాక్సిన్‌లను అందిస్తాయి. ఆరోగ్య ఈక్విటీ మరియు కోవిడ్-19 వ్యాక్సిన్ యాక్సెస్‌ని ముందుకు తీసుకెళ్లడమే సేవల ఉద్దేశ్యం:

- ఇంటిని విడిచిపెట్టలేకపోవడం, లైనులో నిలబడలేకపోవడం, లేదా కాస్తంత దూరం నడిచి వెళ్లలేకపోవడం.
- శారీరక లేదా మేధోపరమైన వైకల్యతలు ఎదుర్కొనడం
- యాక్సెస్‌ని పరిమితం చేసే మానసిక ఆరోగ్య పరిస్థితులను అనుభవించడం.

రాష్ట్రంలో వ్యాక్సిన్ డెజర్ట్స్ (వ్యాక్సిన్ లభించని) ప్రాంతాల్లో ఆరోగ్య సమానత్వం పురోగతి చెందడానికి గృహాధారిత వ్యాక్సిన్‌లు సాయపడతాయి. దిగువ పేర్కొన్న ఏదైనా ఒకటి వాస్తవమైనప్పుడు వ్యాక్సిన్‌లు లభించవు:

- వ్యాక్సిన్ లొకేషన్‌లు లేవు.
- వ్యాక్సిన్ ఇచ్చే హెల్త్ కేర్ ప్రొవైడర్‌లు లేరు.
- భౌగోళిక ప్రాంతం మరియు ప్రస్తుత జనాభాకు సేవలందించడానికి కేవలం కొంది మంది ప్రొవైడర్‌లు మాత్రమే లభ్యం.

ప్రజల కొరకు వ్యాక్సినేషన్ సర్వీస్‌లు లభ్యం కావడం లేదు లేదా ఈ లొకేషన్‌లను యాక్సెస్ చేసుకోవడం కష్టంగా ఉంది. గృహాధారిత వ్యాక్సినేషన్ సర్వీస్ రాష్ట్రంలోని భౌగోళికంగా చేరుకోవడం మరింత ఇబ్బందిగా ఉండే మరియు మారుమూల ప్రాంతాల్లో నివసించేవారు తరచుగా ఎదుర్కొనే యాక్సెస్ సమస్యలను తొలగిస్తుంది.

వ్యక్తుల ప్రాణాలను కాపాడే వ్యాక్సిన్‌ని నేరుగా ఇంటి వద్దనే పొందడానికి మొబైల్ వ్యాక్సిన్ సర్వీస్‌లు సాయపడతాయి. ఈ సర్వీస్ భావ్య ఆరోగ్య అసమానతలను సూచించే అధిక సామాజిక దుర్బలత సూచికను కలిగి ఉన్న ప్రాంతాల్లో నేరుగా దృష్టి పెడుతుంది. వాషింగ్టన్ రాష్ట్రంలో వారు ఎక్కడ నివసిస్తున్నారనే దానితో సంబంధం లేకుండా సర్వే ద్వారా ప్రజలు ఇమ్యూనైజేషన్‌ని అభ్యర్ధించవచ్చు.

**కొవిడ్-19 వ్యాక్సిన్ కాకుండా ఏవైనా ఇతర గృహాధారిత సర్వీస్‌లు లభ్యమవుతున్నాయా?**

ప్రస్తుతం, మొబైల్ నర్సు టీమ్‌లు కొవిడ్-19 ఇమ్యూనైజేషన్‌ల కొరకు కేవలం వ్యాక్సిన్‌ని మాత్రమే అందించవచ్చు. ఫ్లూ వ్యాక్సిన్ మరియు ప్రయోగశాల పరీక్షల కొరకు రక్తం తీసుకోవడం వంటి ఇతర సంభావ్య సేవలు ప్రస్తుతం లభ్యం కావడం లేదు.

కొవిడ్-19 వల్ల మరణం మరియు ఆసుపత్రిలో చేరే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లుగా తెలిసిన జనాభా కొరకు ఆరోగ్య సమానత్వాన్ని పెంపొందించడంలో సాయపడేందుకు మొబైల్ టీమ్ సర్వీస్ లభ్యమవుతుంది. ఇవాళే కొవిడ్-19 వ్యాక్సిన్ యాక్సెస్ అవసరమైన వ్యక్తి కొరకు సర్వేని పూర్తి చేయడాన్ని దయచేసి పరిగణనలోకి తీసుకోండి.

**అభ్యర్ధన సబ్మిట్ చేసిన తరువాత నేను ఏమి ఆశించవచ్చు?**

DOH ప్రతివారం అభ్యర్ధన ఫారాలను కలెక్ట్ చేసి, వాటిని అవుట్‌రీచ్ మరియు యాక్షన్ కొరకు నివాసితుల స్థానిక ఆరోగ్య సంస్థలకు పంపుతుంది. స్థానిక హెల్త్ ఆఫీసు సిబ్బంది మొబైల్ ఇమ్యూనైజేషన్ టీమ్‌ని సంప్రదిస్తారు. ఇంటి వద్ద వ్యాక్సినేషన్ కొరకు స్థానిక వైద్య సిబ్బంది సమన్వయం నెరపలేకపోయినట్లయితే, వారు సపోర్ట్ కొరకు DOHతో కోఆర్డినేట్ చేస్తారు.

ఏవైనా అనువాద అవసరాల కొరకు రిమోట్ లాంగ్వేజ్ లైన్ అసిస్టెన్స్ లభ్యమవుతోంది. ఒకవేళ స్థానిక పబ్లిక్ హెల్త్ ఆఫీసు సాయపడలేకపోతే, DOH నుంచి ఆఫీసు సాయాన్ని అభ్యర్ధించవచ్చు. మొబైల్ ఇమ్యూనైజేషన్ టీమ్ ఉచిత హోమ్ ఆధారిత కొవిడ్-19 వ్యాక్సిన్ సర్వీస్ షెడ్యూల్ చేయడానికి అభ్యర్ధిని సంప్రదిస్తుంది.

**DOH 821-169 March 2022 Telugu**
ఈ డాక్యుమెంట్‌ను మరో ఫార్మాట్‌లో అభ్యర్ధించడానికి, 1-800-525-0127కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టం అయ్యే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ చేయండి.